క్లుప్తంగా

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ



రావిళ్లవారిపాలెంలో మిరప పంటను పరిశీలిస్తున్న హెచ్ఈఓ ధనలక్ష్మీ

మర్రిపూడి: మిరప పంటకు ఆశించే ఎండు, కాయకుళ్లు తెగుళ్ల నివారణకు రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల ఉద్యానవన విస్తరణాధికారి బి.ధనలక్ష్మి తెలిపారు. మండలంలోని తంగెళ్ల, జువ్విగుంట సచివాలయ పరిధిలోని గ్రామాల్లో మిరప పంటలను మంగళవారం పరిశీలించారు. మిరప పంటను ఎప్పటికప్పుడు పరిశీలించి చీడపీడలను గమనిస్తే వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని చెప్పారు. వీఏఏలు జె.వి జయచంద్రర్, బొల్లినేని నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాత ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, ఎంపీటీసీ అబ్దుల్

పామూరు: బాక్సింగ్‌డే వేడుకలు స్థానిక తెలుగుబాప్టిస్టు చర్చిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్‌చాంద్‌బాషా, 4వ ఎంపీటీసీ షేక్.అబ్దుల్ 227 దుప్పట్లు పేదలకు పంపిణీ చేశారు. కోఆప్షన్ సభ్యులు షేక్.నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, రాచూరి ఏలియా, శ్రీరాం శ్రీను, షేక్.నాయబ్‌రసూల్, జిలాని, బంకా యేబు, బాబు, కృపారావు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళి



వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పామూరు: వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ, కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. వంగవీటి మోహనరంగా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ, కాపు యువజన సంఘం నాయకులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. నీరుకట్టు నాయబ్‌రసూల్, జైపాల్‌రెడ్డి, కాపుసంఘం నాయకులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో ఉపాధి ప్రణాళిక



చౌడవరంలో గ్రామపటం గురించి వివరిస్తున్న టీఏ

వెలిగండ్ల: 2024–25 ఆర్థిక సంవత్సరానికి చేపట్టే ఉపాధి హామీ పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాసనాయక్ అన్నారు. మండలంలోని చౌడవరంలో మంగళవారం గ్రామస్తుల సమక్షంలో గ్రామ పటం, వనరుల పటం, కాల పటం సచివాలయం ముందు వేయించారు. కార్యక్రమంలో టీఏలు మనోహర్, జోయల్‌రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు యెలికె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొగాకులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న సీనియర్ గ్రేడింగ్ అధికారి

జరుగుమల్లి: పొగాకు పంటలో సస్యరక్షణ చేపడితే నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని సీనియర్ గ్రేడింగ్ అధికారి జి.సిద్ధరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని దావగూడూరు గ్రామంలో పొగాకు రైతులు, క్షేత్ర స్థాయి సిబ్బందికి మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ గ్రేడింగ్ అధికారి మాట్లాడుతూ.. పొగాకులో పురుగు మందుల వాడకం వల్ల కలిగే అనర్థాలు, మేలైన పొగ నారు ఎంపిక, ఎరువుల యాజమాన్యం, రాయితీల గురించి వివరించారు. జీవ సంబంధిత పురుగు మందులు వినియోగించాలని చెప్పారు. పొగాకు తోటల చుట్టూ జొన్న, మొక్క జొన్న పంటలను రెండు లేదా మూడు వరుసల్లో పెంచితే తెల్ల దోమను కొంత వరకు నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో బోర్డు అధికారులు వెంకట్రావు, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర



ఆడుదాం-ఆంధ్ర ర్యాలీలో ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్ గఫార్



జరుగుమల్లిలో విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ నిర్మల

కనిగిరి రూరల్: ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీల సంబరాలు మంగళవారం కనిగిరిలో ఘనంగా ప్రారంభించారు. కనిగిరి మున్సిపాలిటీలో జరిగిన పోటీలను మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వీ, కమిషనర్ నారాయణరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీ కృష్ణ ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు క్రీడా జ్యోతిని వెలిగించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుంచి క్రీడా మైదానం జూనియర్ కాలేజీ గ్రౌండ్ వరకు జాతీయ జెండాను చేతబూని ఆడుదాం ఆంధ్ర నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. క్రీడా చరిత్రలో అతిపెద్ద మైలు రాయిగా కొనియాడారు. క్రీడాకారులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వీ మాట్లాడుతూ సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాత రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలాని, పట్టణ జేసీఎస్‌కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, సీఐ శివరామకృష్ణారెడ్డి, ఇతర నేతలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సచివాలయాల్లో జరిగిన ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమంలో జెడ్పీటీసీ మడత కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్‌లు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, గాలిబోయిన ధనంజయ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను ప్రొత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ప్రత్యేక అధికారి వై గోపిచంద్, పోలక సిద్ధారెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: క్రీడల్లో సత్తా చాటేందుకు ఆడుదాం ఆంధ్రా ఒక వేదిక కావాలని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా అన్నారు. మండలంలోని మొత్తం 19 సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా పామూరులో తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ క్రీడామైదానంలో ఉపసర్పంచ్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్ అధ్యక్షతన నిర్వహించిన క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సెంట్రింగ్ చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, కోఆప్షన్ నాయబ్‌రసూల్, పీఎస్‌వీ బ్రహ్మానందరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏపీఓ మాల్యాద్రి, షేక్.అబ్దుల్, యాటా రాఘవేంద్ర, ఆకుపాటి వెంకటేష్, షేక్.నాయబ్, గట్లా విజయభాస్కర్ రెడ్డి, గోవిందయ్య, శ్రీరాం శ్రీను, ఎస్.మాల్యాద్రి, ఓగూరి ఏడుకొండలు, ఎంఈటీ నాయబ్, జిలానీ, మౌనిక, సునీత పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలతో గ్రామీణ ప్రజల క్రీడా సత్తా వెలుగులోకి రానుందని ప్రత్యేకాధికారి పి.విద్యాసాగర్, తహసీల్దార్ షేక్.నాగూర్ మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అన్నారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రాలో భాగంగా ర్యాలీలు, క్రీడలు ఉత్సాహంగా నిర్వహించారు. తొలుత సీఎస్‌పురంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ శ్రీరామ పద్మావతి అధ్యక్షతన జెడ్పీ హెచ్ఎస్‌లో ఏర్పాటుచేసి క్రికెట్‌పోటీలను వారు ప్రారంభించారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలన్నారు. ఎంఈఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, సర్పంచ్ శ్రీరామ పద్మావతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి బజాజ్ బుజ్జి, పార్టీ యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందని ఎంపీపీ అత్యాల జపన్య అన్నారు. ఆడుదాం అంధ్ర పోటీలను మండల పరిధిలోని పెదయిర్లపాడులో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 13 సచివాలయాల పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం నిర్వహించారు.తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మండల కన్వీనర్ బొర్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, ఎంపీటీసీ కొండారెడ్డి, సర్పంచ్ పోలం రెడ్డి లక్ష్మీదేవి, ఎంపీటీసీ మైలా రమణమ్మ, ఈఓపీఆర్‌డీ నాగమల్లీశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. తొలుత ర్యాలీగా ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ టి.లలిత, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, కార్యదర్శులు, వీఆర్వోలు, నాయకులుకలిసి వెళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడలను ప్రారంభించారు.

వెలిగండ్ల: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ఆణిముత్యాలను వెలికితీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టినట్లు ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. వెలిగండ్ల , గుడిపాటిపల్లి, ఇమ్మడిచెరువు, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతిరోజూ క్రీడలు, వ్యాయామం చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. మండల ప్రత్యేకాధికారి అర్జున్‌నాయక్, వెలిగండ్ల సర్పంచ్ టి. సురేష్‌బాబు, ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ ఎస్ వాసు, ఎంఈఓలు దాసు ప్రసాద్, డి.రామిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: గ్రామీణ స్థాయిలో మెరుగైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ఆడుదాం- ఆంధ్రా ముఖ్య ఉద్దేశమని మండల ప్రత్యేకాధికారి, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, ఏఎస్ఓ శ్రీనివాసరావు, ఈఓ రామారావు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.



సింగరాయకొండలో ర్యాలీలో పాల్గొన్న మత్స్యశాఖ జేడీ చంద్రశేఖరరెడ్డి

మర్రిపూడి: గ్రామస్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మర్రిపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం నుంచి విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ ఎస్.సుదీపా, ఏవో ఎస్కే ఖాశింపీరా, ఎంఈఓ ఈవీ రంగయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారక్‌నాథ్, సర్పంచ్ కె.భాస్కర్, బీవీ భాస్కర్‌రెడ్డి, కె.ఇజ్రాయిల్, బోద రమణారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): క్రీడలతో యువతలో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని మండల ప్రత్యేకాధికారి, ఆత్మ పీడీ అన్నపూర్ణ పేర్కొన్నారు. కొండపి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం-ఆంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులు 200 మీటర్ల జాతీయ జెండాతో హైస్కూలు నుంచి ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ రమణమూర్తి, తహసీల్దార్ సింగారావు, ఎంఈఓ-1 సురేఖ, ఎంఈఓ-2 పి.రామారావు, ఏఓ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: గ్రామీణ ప్రాంత యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. పొన్నలూరులో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మణరెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఏఓ భాగ్యలక్ష్మి, ఏఎస్సై హఫీజ్, ఎంఈఓలు రవిచంద్రబాబు, హరిబాబు, హెచ్ఎం వెంకట్రావు, పీడీ చిరంజీవిరెడ్డి, కార్యదర్శి హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ బెల్లం నిర్మల సూచించారు. జరుగుమల్లిలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఆమె ప్రారంభించారు. తొలుత విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, ఎంపీడీఓ కె.జలజాక్షి, ఎంఈఓ నాగేంద్రవదన్, వైఎస్సార్ సీపీ నాయకులు కొండూరి ప్రశాంత రెడ్డి, దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, సర్పంచి కసుకుర్తి పున్నారావు, కార్యదర్శి రామ్మోహనరావు, వీఆర్ఓ లక్ష్మి, పీడీ ఎన్‌టీ ప్రసాద్ పాల్గొన్నారు.

టంగుటూరు: మండల కేంద్రం టంగుటూరు, జమ్ములపాలెం గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలను తహసీల్దార్ సంజీవరావు ప్రారంభించి, క్రీడా పరికరాలు అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించే మంచి అవకాశం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 బాలాజీ, పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, ఆడుదాం ఆంధ్ర కోఆర్డినేటర్ తుల్లిబిల్లి అశోక్‌బాబు, వీఆర్వో నందకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జమ్ములపాలెంలో పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ సంజీవరావు



క్రీడాకారులతో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి



పామూరులో ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ, నేతలు



మర్రిపూడిలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి



సీఎస్‌పురంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ, ఎంపీడీఓ



వెలిగండ్లలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ మహాలక్ష్మి



కొండపిలో జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ



హెచ్‌ఎంపాడులో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సావిత్రి, ఇతర నేతలు, అధికారులు



పెదయిర్లపాడులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నేతలు



పొన్నలూరులో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు, నాయకులు

కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

కొండపి(సింగరాయకొండ): కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా లెప్రసీ పర్యవేక్షణాధికారి డి.శ్రీనివాసరెడ్డి సూచించారు. కుష్టును ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. కొండపి ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధి నివారణ- తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. లెప్రసీ పర్యవేక్షణాధికారి మాట్లాడుతూ.. శరీరంపై రాగిరంగులో మచ్చలు ఏర్పడినా, కంటి రెప్పలపై వెంట్రుకలు రాలిపోతున్నా ఆస్పత్రిలో సంప్రదించాలని సూచించారు. బుధవారం నుంచి జనవరి 12వ తేదీ వరకు పక్కాగా ఇంటింటి సర్వే నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించే కరపత్రికను ఆవిష్కరించారు. ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, పెట్లూరు వైద్యాధికారి కె.అనూష, ఎంపీహెచ్ఈఓ ఎం రవిబాబు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కుష్టు వ్యాధిపై అవగాహన కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్యాధికారులు

సింగరాయకొండ: కుష్టు బాధితులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తే వ్యాధిని నయం చేయవచ్చని సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ ధీరేందర్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం కుష్టు వ్యాధిపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. డాక్టర్ ఉజ్వల, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ అక్బర్‌బాషా, సయ్యద్ మసూద్‌ఆలీ, డీపీఎంఓ ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కాశీనాయన ఆరాధనోత్సవాలు



పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణంలోని 16వ వార్డు కొత్తపేటలోని కాశీనాయన ఆశ్రమంలో కాశీనాయన స్వామి 28వ ఆరాధనోత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. కాశీనాయన స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హారతులను ఎంతో నియమ నిష్టలతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆరాధనోత్సవాల్లో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, హస్తకళల కార్పొరేషన్ డైరక్టర్ చెరుకూరి జయలక్ష్మి, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, కౌన్సిలర్లు పులి శ్రీను విజయలక్ష్మి, దాసరి మురళీ తదితరులు పాల్గొని విశిష్ట పూజలు చేశారు. అన్నదానాన్ని మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ నాయకులు గోపవరపు సుబ్బారెడ్డి, మేడం శ్రీనివాసులురెడ్డి, చిన రామిరెడ్డి, టీ శ్రీనివాసులరెడ్డి, నారాయణ, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

వెలిగండ్ల: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఎంఈఓ దాసుప్రసాద్ అన్నారు. కంకణంపాడు ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ దాసు ప్రసాద్ బదిలీపై వెళ్లిన ఐ వెంకటేశ్వర్లు, ఆర్ లక్ష్మీదీప్తిలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఆర్ లక్ష్మీదీప్తి ఉపాధ్యాయురాలిగా మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్న వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఫారెస్టు బీట్ ఆఫీసర్ నవీన్

వెలిగండ్ల: ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని ఫారెస్టు బీట్ ఆఫీసర్ నవీన్ అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువులో క్రిస్మస్ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏసేబు యూత్ లీడర్స్, జుటుకే ఏలియా, జుటుకే సాల్మన్ ఆధ్వర్యంలో ఐదవ సీజన్ క్రికెట్ టోర్నమెంట్స్ మంగళవారం జరిగాయి. ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జేపీరాజు పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఫారెస్టు బీట్ ఆఫీసర్ నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గెలుపు, ఓటములను సమానంగా చూడాలన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి



మిరప పైరును పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖాధికారి

కనిగిరి రూరల్: మిరప రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి వై గోపిచంద్ అన్నారు. కనిగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మిరప, తదితర పైర్లను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నందనమారెళ్ల మిరప పైరు పరిశీలించారు. మిరపలో వైరస్ తెగులు, తామర తెగులు, నల్లి, కొమ్ము కుళ్ల తెగుళ్లను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. వైరస్ తెగులు నివారణకు పొలం చుట్టు 2, లేదా 3 వరుసలు జొన్నా లేదా మొక్కజొన్నను రక్షణ పంటలుగా వేయాలన్నారు. పొలంలో అక్కడక్కడ అయిల్ లేదా, గ్రీజు పూసిన పసుపు అట్టలను, లేదా రేకులను ఉంచితే తెల్లదోమ ఉధృతిని తగ్గించవచ్చన్నారు. పలు రకాల తెగుళ్ల వాటి నివారణ చర్యలకు రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన అధికారి ఎం అంజలిభాయి, వీఏఏ నజ్మా, రైతు నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి వేడుకలు



ప్రత్యేక పూజల్లో భక్తులు

కనిగిరి రూరల్: పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలో కొలువై ఉన్న దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకాలు, సామూహిక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన పూజారి సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మ, ఏసీ చెంచులు, వీసీ రామశాస్త్రి, మండల వెంకటేశ్వర్లు, ఈర్ల గురవయ్య, ఒప్పు కోటయ్య పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

కనిగిరి రూరల్: సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక దర్శి చెంచయ్య భవన్ వద్ద పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌డీ మౌలాలి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పోరాడేదే సీపీఐ అని అన్నారు. సీపీఐ, వివిధ సంఘాల నాయకులు జీ బాలిరెడ్డి, పందిటి మోహన్, సుబ్బారావు, ఖాశింవలి, ఆలూరి కోటయ్య, నాసర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పామూరు: కేంద్రంలోని బీజేపీ పాలకులు స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవనంవద్ద మంగళవారం పార్టీ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ ఆధ్వర్యంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. వజ్రాల సుబ్బారావు, పాలపర్తి మస్తాన్‌రావు, రాగిపాటి సూరిబాబు, నారాయణ, ప్రసాద్, ఇర్రి వెంకటరెడ్డి పలువురు పాల్గొన్నారు.

28న ధర్మవరంలో బహిరంగ వేలం

మర్రిపూడి: మండలంలోని ధర్మవరం గ్రామంలోని కాలువ, చెరువులో చిల్ల చెట్లు కొట్టుకునేందుకు ఈ నెల 28న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎస్.ఆదినారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ధర్మవరం చెరువులో 25 ఏళ్లపాటు చేపలు పెంచుకునే హక్కు పొందేందుకు కూడా వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేవారు రూ.500 ధరావత్తు చెల్లించాలని స్పష్టం చేశారు.